శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## చెత్త నుంచి సంపద కేంద్రాల ద్వారా పంచాయతీ ఆదాయం పెంపు



**కోవూరు, మే 23ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని పంచాయతీలు ఏర్పాటు చేసి ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రాల ద్వారా వారి ఆదాయాన్ని ఘననీయంగా పెంపొందించుకోవచ్చని జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసి ఉన్న ఈ కేంద్రాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంపద కేంద్రం ద్వారా రైతులకు ఉపయోగపడే ఎరువులు తయారు చేసి తద్వారా పంచాయతీ ఆదాయాన్ని ఘననీయంగా పెంపొందించుకోవచ్చున్నారు. ప్రజలు కూడా చెత్త చెదారాను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా తడిచెత్త, పొడి చెత్త రూపంలో మీ ఇళ్లకు వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు వాటిని అందజేయాలన్నారు. అదేవిధంగా గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు కూడా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సకాలంలో పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. ఇప్పటివరకు ఇనమడుగు గ్రామ పంచాయతీల ఏర్పాటు చేసి ఉన్న ఈ కేంద్రం ద్వారా 30 వేల వరకు ఎరువును విక్రయించామని పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు చెప్పడం పట్ల ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కల్పన, తదితరులు ఉన్నారు.

## నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, మే 23ప్రభాతవార్త :** ప్రజలకు సురక్షితనీరు అందించే రక్షిత నీటి పథకాల నిర్మాణాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రంగప్రసాద్ అన్నారు. కోవూరు మండలం చెర్లో గాంధీ సంఘం ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పనిసరి అన్నారు. అదేవిధంగా సబ్‌డివిజన్‌లో జరుగుతున్న జలజీవన్ మిషన్ పనులను మరింత వేగవంతం చేసి సకాలంలో నిర్మాణాలు పూర్తయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనులను చేపడుతున్న కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్‌కుమార్, డీఈ లీలాప్రకాష్, ఏఈ జగదీష్, తదితరులు ఉన్నారు.

## నాడు -నేడు పనులను నాణ్యతలో చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్,మే23,ప్రభాతవార్త** నాడు-నేడు అభివృద్ధి పనులను వేగవంతం చేసి పాఠశాలలు పునప్రారంభం నాటికి నాణ్యతతో అదనపు తరగతి గదులు,మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ అధికారులను ఆదేశించారు.స్థానిక మహాత్మాగాంధీ నగర్ ఉర్దూ పాఠశాల,మున్సిపల్ పాఠశాల,పడారుపల్లి మున్సిపల్ పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనులను కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అదనపు తరగతి గదులతోపాటు నూతన మరుగుదొడ్ల నిర్మాణాలను జూన్ 12వ తేదీ నాటికి పూర్తి చేయాలని చెప్పారు.నిర్మాణ పనులన్నీ అత్యంత నాణ్యతతో,పారదర్శకంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.అనంతరం డ్రైవర్స్ కాలనీలోని మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని (ఎస్.టి.పి) అధికారులతో కలిసి పోలీస్ కమిషనర్ పరిశీలించారు.అనంతరం స్థానిక పోలీస్ కాలనీలోని మున్సిపల్ పార్కును కమిషనర్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ అధికారి అలీ,నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్‌కుమార్,ఈఈ శేషగిరిరావు,ఏ.ఈ అర్చిత,సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

## జనసేనాని పవన్‌తో జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ భేటీ

**నెల్లూరు,మే23 ప్రభాతవార్త-విద్య** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెనా ్నరెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ఈ భేటీలో జిల్లాలో పార్టీ పరిస్ ్థతి, రానున్న ఎన్నికల్లో అవలంబించాల్సిన విధానాలు, పార్టీ బలోపేతానికి కృషి, మెగా అబిమానులకు పార్టీలో సముచిత స్థానం తదితర అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ మాట్లాడుతు ఇటీవల తమ అదినేతతో జరిగిన సమావేశంలో తన వ్యక్తిగత కారణాల వలన హాజరు కాలేక పోయామన్నారు. ఈ విషయాన్నితమ అధినేతకు



ముందుగానే తెలియజేశామని, దీనిని పని గట్టుకుని కొందరు తమపై జిల్లాలో విష ప్రచారం చేస్తున్నారన్నారు.
ఇటువంటి అబద్దపు ప్రచారాలను తాము పట్టించుకోబోమని స్పష్టంచేశారు. అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయనున్నామన్నారు. పార్టీలో ఎటువంటి బేదాభిప్రాయాలకు తావులేదని, అందరిని ఏటతాటిపైకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత అనేక సంవత్సరాలుగా పార్టీకోసం నిబద్దతతో పని చేస్తున్నామని గుర్తుచేశారు. తమ అదినేతతో దాదాపు 45 నిముషాల పాటూ వివిధ అంశాలపై, జిల్లా రాజకీయాలపై, చర్చింటం జరిగిందన్నారు. వచ్చే నెలలో జిల్లాలలో జరుగనున్న తమ పార్టీ రాష్ట్ర నాయకులు కొణిదల నాగబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తామన్నారు. పవన్ కళ్యాణ్‌ను కలిసిన వారిలో ఆపార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి వెంకట సుజయ్ తదితరులు ఉన్నారు.

## పశువైద్య ఆరోగ్య రథాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు

**కావలి, మే 23 ప్రభాతవార్త** డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవా రథాలలో పోస్టులు భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని జివికెఈయంఆర్ఐ జిల్లా మేనేజర్ నెమలి శివశంకర్ తెలిపారు. డాక్టర్లుగా చేరేందుకు బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ విద్యార్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. పశువైద్య శాఖలో ఉద్యోగ విరమణ చేసిన వారు కూడా అర్హులేనని తెలిపారు. ప్యారా వెట్‌కు డిప్లమా ఇన్ వెటర్నరీ సైన్స్ విద్యార్హత కలిగి 30 సంవత్సరాలు వయసు కల్గిన వారు అర్హులని తెలిపారు. పైలెట్ పోస్టుకు పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు హెచ్‌యంవి లైసెన్సుతో పాటు రెండు,మూడు సంవత్సరాల డ్రైవింగ్ అనుభవం కల్గిన 35 సంవత్సరాల వయసు వున్న వ్యక్తులు నెల్లూరు రైల్వే ఫీడర్స్ రోడ్డులోని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో హాజరుకావాలని కోరారు.

## ఉలవపాడు ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా అధికారి

**ఉలవపాడు,మే23,ప్రభాతవార్త** ఉలవపాడు ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ జిల్లా వైద్యశాలల సమన్వయకర్త డాక్టర్ రమేష్‌నాథ్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఉదయం 11:45గంటల సమయంలో జిల్లా అధికారి రిసెప్షన్ ఏరియాలో కనిపించడంతో సిబ్బంది అందరూ ఒక్కసారిగా అలెర్ట్ అయ్యారు.ముందుగా ఆరోగ్యశ్రీ కౌంటర్ దగ్గరకు వెళ్లి ఆరోగ్యమిత్ర ద్వారా అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు.

ఆసుపత్రిలో కాన్పు అయిన గర్భవతులకు ప్రభుత్వం ద్వారా వస్తున్న ఆసరా పథకం డబ్బులు



కొంతమందికి అందకపోవడానికి కారణాలు అడిగారు.గర్భవతిగా ఉన్నప్పుడే ప్రతి గర్భవతి పేరు నవశకం పోర్టల్‌లో ఉండేలా చూడాలన్నారు .తరువాత ఆసుపత్రిలో ఓపి రూమ్‌లు, లాబరేటరీ, ఎక్స్ రే, అత్యవసర గది,ఆపరేషన్ గది,డిస్పెన్సరీ,వార్డులు అంతా తిరిగి రికార్డులు సిరంజ్‌లు మరియు సూదులు డిస్పోస్ చేసే విధానం పట్ల అసహనాన్ని వ్యక్తం చేశారు.ఆసుపత్రిలో సిబ్బంది అందరూ సమయపాలన పటించాలని,ఆసప్రతికి వచ్చే రోగులు,బంధువులతో చిరునవ్వుతో మాట్లాడుతూ వారికిసేవ చేయాలన్నారు.

## జగనన్న కాలనీ పనులు వేగవంతం చేయండి

**నెల్లూరు కార్పొరేషన్,మే23,ప్రభాతవార్త** నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేసిన గృహా లను లబ్ధిదారులకు అందజేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక ఇనమడుగ లేఅవుట్ జగనన్న కాలనీ నిర్మాణ పనులను అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా



ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.సచివాలయ అమినిటీస్ కార్యదర్శులు లేఅవుట్ల నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.విద్యుత్,వీధిదీపాలు,మంచినీరు,డ్రైన్లు, రోడ్డు మార్గాలు,పచ్చదనం వంటి మౌళిక సదుపాయాలను త్వరితగతిన కాంట్రాక్టర్లు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ విభాగం అధికారి దయాకర్,సిబ్బంది,నగరపాలక సంస్థ అధికారులు,సచివాలయ వార్డు అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌రెడ్డి గృహ నిర్బంధం



**నెల్లూరు మే 23, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వేదాయపాళెం, గాంధీనగర్‌లో ఉన్న క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ స్థలంలో చేపట్టాలనుకున్న పోరుబాట నిరసన ధర్నా కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు మంగళవారం మాగుంటలేఅవుట్‌లో ఉన్న ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి నివాసంలోనే ఆయనను పోలీసులు గృహంలో నిర్భంధంలో ఉంచారు. ఆయన ఇంటి చుట్టూ భారీస్థాయిలో పోలీసులు మోహరించారు. శ్రీధర్‌రెడ్డి ఇంటి పరిసర ప్రాంతాల్లోకి ఆయన తమ్ముడు గిరిధర్‌రెడ్డిని, బంధువులను, అనుచరులను సైతం రక్షక భటులు అనుమతించకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. శ్రీధర్‌రెడ్డికి ఇంటివైపు వెళ్ళే పలు రహదారులను బారికేడ్లు పెట్టి మూసేశారు. వాహనరాకపోకలకు ఆయా ప్రాంతాల్లో అంతరాయం కలగకుండా వాహనాలను ఇతర దారులలోకి మళ్ళించారు. సోమవారం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఏది ఏమైనా మంగళవారం క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ స్థల ప్రాంగణంలో పోరుబాట నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని ఖరాఖండిగా చెప్పడం జరిగింది. క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ స్థలం వద్దకి శ్రీధర్‌రెడ్డి చేరుకుంటాడనే ఆలోచనతో ముందస్తుగా మంగళవారం వేకువజామునే పోలీసులు ఆయన ఇంటిని చుట్టుముట్టి గృహ నిర్భంధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో క్రిస్టియన్లు పెళ్ళిళ్లు, జన్మదినాలు, సామాజిక కార్యక్రమాలు చేసుకోవాలన్నా వారికి కమ్యూనిటీ హాల్ అవసరమనే ఆలోచనతో గతంలో ఆ స్థలాన్ని, ఆనాటి కలెక్టర్‌కి చెప్పి కేటాయించడం జరిగిందన్నారు. ఇతర కళ్యాణమండపాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేసుకోవాలంటే లక్షలు అవుతున్నాయనే ఆలోచనతో భవన నిర్మాణానికి తాను శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. తద్వారా పేదలైన ఎంతోమంది క్రిస్టియన్లు ఇక్కడ తక్కువ ఖర్చుతో కార్యక్రమాలు చేసుకోవచ్చన్నారు. అందు కోసం గత నాలుగేళ్ళ నుండి తాను మూడుసార్లు సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దగ్గరకి వెళ్ళి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు నిధులను విడుదల చేయమని అడగడం జరిగిందన్నారు. సీఎం మూడుసార్లు నిధులను విడుదల చేయమని సంతకాలు చేసినా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదన్నారు. నిధుల విడుదల కోసం సామరస్యంగా పోరుబాట కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తుంటే దానిని అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ నేతలు ఎలాంటి అనుమతులు లేకుండా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, పేదల కోసం శాంతియుత పోరాటాలు చేస్తే అనుమతులు లేవనడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో నియంతపాలన సాగుతున్నట్లుందని ప్రజాస్వామ్యం ఎక్కడ ఉందో అర్ధం కావడం లేదన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం నెలనాళ్ళుగా వాట్సాప్, పోస్టుకార్డులు, టెక్ట్స్ మేసేజ్‌ల రూపంలో నిధులు విడుదల కోసం సీఎం లేఖల ద్వారా కార్యక్రమాలు చేపడితే దాదాపు రూ.7కోట్లలను ఇవ్వకపోగా పోలీసులు తనను గృహనిర్భంధం చేయడం, గాంధీనగర్ స్థల ప్రాంగణంలో చుట్టూ పోలీసులు మోహరించడం దుర్మార్గమని శ్రీధర్‌రెడ్డి ప్రశ్నించారు. విధ్వంసాలు, బంద్‌లు, సంఘవిద్రోహక చర్యలకు తాను పాల్పడలేదని జగన్ ఇదేమి న్యాయమని సూటిగా అడిగారు. ఇకపై అనుమతులు తీసుకోమని నేరుగా గెరిల్లా పోరుబాట మొదలు పెడతామన్నారు. ప్రశ్నిస్తే వేధించి, కేసులు పెట్టిన వెనుకడుగు వేయనని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులను విడుదల చేసేంతవరకు పోరాటం ఆపనని ఆయన వివరించారు. అరెస్టు, లాఠీలు, తూటాలు, నిషేదాజ్ఞలు, గృహ నిర్భంధాలు, లాకప్‌లతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని ఆయన హెచ్చరించారు. ఖచ్చితంగా చెపుతున్న మీరు ఎంత వేధించినా, ఉద్యమాలను అణచివేయాలని చూసిని రూరల్ నియోజకవర్గంలో పొట్టేపాళెం, ములుముడి కలుజుల మీద బ్రిడ్జిలు, నెల్లూరు తాడిపర్తి రోడ్డు, ఎన్టీఆర్ నెక్లెస్‌రోడ్డు, గణేష్‌ఘాట్, క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్, ముస్లిం షాదీ మంజిల్‌ల కోసం ఎస్సీ, ఎస్టీల కోసం గత టీడీపీ హయాంలో చంద్రబాబు సీఎంగా, నారాయణ మంత్రి, మేయర్ అబ్దుల్‌అజీజ్, నుడా చైర్మన్‌గా కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలుగా ఉన్న సమయంలో ముస్లిం గురుపాఠశాల 95శాతం వారు పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు పూర్తి అయినా 5శాతం పనులను పూర్తి చేయ్యలేని దౌర్భాగ్యపు పరిస్థితిలలో ఉందన్నారు.

## పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి పాలన

**అనంతసాగరం,మే23ప్రభాతవార్త:** దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా సంక్షేమ పథకాలను అందిస్తూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోరెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అనంతసాగరం మండలంలోని కొత్తపల్లి సచివాలయం పరిధిలోని కొత్తపల్లి, వడ్డిపాళెం గ్రామాల్లో ఆయన ముమ్మరంగా పర్యటించారు. ఈసందర్భంగా వడ్డిపాళెంలో వెంకయ్యస్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలకు సంక్షేమ



లబ్ధికరపత్రాలను అందజేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 93సచివాలయాల్లో 54వ సచివాలయంలో పర్యటించారు. ప్రతి సచివాలయం పరిధిలో కోటాల్దఇ రూపాయల సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందజేశారన్నారు. వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి మానిఫెస్టోలో ఏదైనా అంశాన్ని పెడితే తప్పక చేస్తారని ప్రజలంతా విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. ప్రనజలకు అవసరమైన అభివృద్ధి పనులు కూడా తప్పకుండా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు .ఈకార్యక్రమంలో మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణ, అగ్రహారం సర్పంచ్ కరుదుంపల లక్ష్మీదేవి, నాయకులు బట్రెడ్డి జనార్ధన్, ఓబులురెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముసునూరులో వ్యభిచార గృహంపై పోలీసుల దాడులు

**కావలి, మే 23 ప్రభాతవార్త** కావలి ముసునూరులో వ్యభిచార గృహంపై కావలి రూరల్ సిఐ రాజేష్ సిబ్బందితో మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ రాజేష్ తెలిపారు. వ్యభిచార గృహం నడుపుతున్న మాధవి వివిధ ప్రాంతాల నుంచి మహిళలను తీసుకొచ్చి వ్యభిచారం చేయిస్తుందన్నారు. ఈ సమాచారం తెలుసుకొని దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో నెల్లూరు నుంచి వచ్చిన ఓ మహిళ, కావలి పట్టణానికి చెందిన ఇద్దరు విటులు, నిర్వాహకురాలు మాధవిని అరెస్ట్ చేశామన్నారు. నెల్లూరు నుంచి వచ్చిన మహిళను నెల్లూరు హోమ్‌కు తరలించామన్నారు. మిగిలిన ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు. ఈ వార్త దావాలనంలా వ్యాపించడంతో పలుచోట్ల నడుస్తున్న వ్యభిచార గృహాలు అప్రమత్తమయ్యాయి.



మనుబోలు మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వైసీపీ నేతలు మంగళవారం గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.



## వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం



**ఉదయగిరి మే 23 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ఉదయగిరి బిట్-2 సచివాలయం నందు వాలింటర్లీ వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డి, ఉదయగిరి గ్రామ సర్పంచ్ పాములూరి సా మ్రాజ్యం, జడ్పి కో ఆప్షన్ మెంబర్ గాజుల తాజావుద్దీన్, పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతు ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేరవేయడంతో కీలకపాత్ర పోషి స్తున్న వాలంటీర్లను సన్మానించడం శుభపరిణామమని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో సంక్షేమపథకాలు ఎలాంటి అవినీతికి తావులేకుండా ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. దేశంలోనే వాలింటరీ వ్యవస్థాను ప్రవేశపెట్టి ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార యక్రమంలో షేక్ సుభాని, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు వాలింటరీలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లో బోరు ఏర్పాటు



**వింజమూరు, మే23ప్రభాతవార్త:** వింజమూరు తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లో మంగళవారం నూతనంగా బోరును ఏర్పాటు చేశారు. వైసిపి మాజీ మండల కన్వీనర్, మాజీ ఉపసర్పంచ్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మౌళికసదుపాయాల కల్పనలో భాగంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ నిధులు 3.30ల రూపాయలతో బోరు, మోటారు, విద్యుత్ , మరుగు దొడ్లు ఏర్పాటు చేశారన్నారు. మౌళిక వసతులు పూర్తిస్థాయిలో చేపట్టి క్లినిక్‌కు వచ్చేవారికి అసౌకర్యం లేకుండా చూడడమే లక్ష్యమన్నారు.

## 27న రిలే నిరాహారదీక్షలను జయప్రదం చేయాలి

**వింజమూరు, మే23ప్రభాతవార్త:** ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పునరాలోచించి ఉద్యోగుల శ్రేయస్సే లక్ష్యంగా కృషి చేయాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందని వింజమూరు తాలూకా ఎపి జిఇఎ జనరల్ సెక్రటరీ ఎస్.కె.శిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎపిజిఇఎ వింజమూరు తాలూకా కార్యవర్గ మొదటి సమావేశం యూనిట్ అధ్యక్షుడు బంకా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ప్రస్తుతం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. రాష్ట్రకమిటీ పిలుపు మేరకు ఈనెల 27న శనివారం ఉదయం వింజమూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే రిలే నిరాహారదీక్షను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధన దిశగా నిరంతర పోరాటాలకు తమ యూనియన్ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈసమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కె.జావీద్, వింజమూరు తాలూకా ఎపి జిఇఎ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆవాజ్ ఆధ్వర్యంలో ఉచిత ఖత్మాలు



**ఆత్మకూరు, మే23ప్రభాతవార్త:** ఆవాజ్ ఆత్మకూరు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మకూరులో 70మంది ముస్లిం పిల్లలకు ఉచిత ఖత్మా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆవాజ్ రాష్ట్ర నాయకులు, ఆత్మకూరు మండలం కార్యదర్శి యస్దాని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ఆత్మకూరు ప్రాంతానికి చెందిన 70మంది పేద ముస్లిం పిల్లలకు ఒడుగులు చేయించారు. ఆత్మకూరు పట్టణం ఈద్గా ప్రాంతంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఆవాజ్ కమిటీ ఏర్పాటు కారణాలు, కమిటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులను కమిటీ సభ్యులు ఘనంగాసన్మానించారు. ఈకార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిస్తి, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె.సుభాన్, నెల్లూరుజిల్లా కార్యదర్శి ఎస్.కె.రషీద్, ఆత్మకూరు మండల కార్యదర్శి పి.యస్దానిబాషా, ఆత్మకూరు సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజ్, ఆవాజ్ బాధ్యులు ఎం.నాగేంద్ర, ఆవాజ్ మండల అధ్యక్షులు ఎస్.కె.అమీర్‌బాషా, మాజీ వైస్‌చైర్మెన్ సందాని, పి.మస్తాన్, పి.అజ్గర్, ఆత్మకూరు నియోజకవర్గ అన్ని మండలాలకు చెందిన కమిటీ సభ్యులు , పిల్లాలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఖత్మా చేయించుకున్న పిల్లలకు ఒక్కొక్కరికి 500రూపాయల విలువైన ఆహర వస్తువులను అందించారు .

## 28న మాదిగల ఆత్మీయ సమావేశం



**నెల్లూరుటౌన్, మే23ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలో మాదిగల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు రాజకీయ వాటా పైన్యాయబద్దంగా ఉద్యమించేందుకు ఈ నెల 28న మాదిగల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సీమాంధ్రా ఏమ్మార్పిఎస్‌రాష్ట వర్కింగ్ ప్రసిడెంట్ పందింటి సుబ్బయ్య మాదిగ తెలిపారు.

నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు దాటుతున్నా జిల్లాలో మాత్రం మాదిగల పరిస్థితి దుర్భరంగా వుందన్నారు. మాదిగలకు సరైన రాజకీయ ప్రాధాన్యత లేదని రాజకీయ పదవుల్లో మాదిగలకు న్యాయబద్దంగా తరలించిన వాటా మాత్రం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ కార్యచరణ ప్రణాళిక నిర్ణయించేందుకే ఈ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కోత్తూరు 1.1లో దళితులకు సంబందించి వున్న భూములను దళితులకే ఇవ్వాలని ఆయనడిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సేవా సమితీ ఆధ్యక్షుడు కాకి శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని సంఘాలు, రాజకీయ పక్షాల్లో వున్న మాదిగలు ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు పల్లాల శ్రీనివాసులు, జాలాది శ్రీ నివాసులు, కుడుముల సుబ్బారావు, సునీత, రఘు, చ్నినయ్య, బద్దేపూడి వెంకట రావు, సాల్మాన్ తదితరులున్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారదులే వాలంటీర్లు



**కలువాయి మే 23 ప్రభాతవార్త:** రా ష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యవస్థలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమపథకాల అమలును ప్రభుత్వానికి ప్రజలకు వాలింటరీలు వారదిగా పనిచేస్తున్నారని వారి సేవలు మరువలేమని వెంకటగిరి నియోజకర్గ సమన్వయకర్త రా ష్ట్ర కమ్యూనిటి హెల్త్ దవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి పేర్కున్నారు. మంగళవారం స్ధానిక ఉమామహేశ్వరీ కల్యాణ మండపం నందు వాలింటరీలకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిధిగా పాల్గోన్న రాంకుమార్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా 2.66 లక్షల మంది వాలింటరీల మహాసైన్యంతో నిరుపేదలక ముఖాలలో వారి చేస్తున్న సేవలు ద్వారా చిరునవ్వులు కనిపిస్తున్నాయని ఆయన ప్రశంసించారు. రాష్ట్ర ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమపథకాలను వారి గడపగడపకు వెళ్లి వారికి చేరే విధంగా వాలింటరీలు మహాసైన్యంగా పనిచేస్తున్నారని అన్నారు.

సంక్షేమపథకాలు అందించడంలో అర్హతే ప్రామాణికంగా పనిచేస్తున్న వాలింటరీల వ్యవస్థ దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో ఏర్పరచడం హర్షంచదగ్గ విషయమని అన్నారు. అనంతరం వాలింటరీలు చేస్తున సేవలను ప్రభుత్వం గుర్తించి సేవా వజ్రాగా దాచూరు సచివాలయంలోని జడపల్లి శివకుమార్‌కి 30 వేల రూపాయాలు, అదే విధంగా సేవరత్న 5 మందికి 20 వేల రూపాయాలు వంతున సేవమిత్ర 207 మందికి 10 వేల రూపాయాలు నగదు శాలువాతో సత్కరించి వారికి రాంకుమార్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మాచిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, మండల అద్యక్షురాలు ఆర్ లక్ష్మీదేవి, ఉపాధ్యాక్షులు పంగా పెంచలనరసారెడ్డి, సొసైటీ అద్యక్షులు చల్లా సుబ్బరామిరెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ చల్లా రఘురామిరెడ్డి నాయకులు మేకపాటి వెంకటనరసారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది వాలింటరీలు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రతి కుటుంభానికిఅభివృద్ధి సంక్షేమ పథకాలు



**రాపూరు, మే23ప్రబాతవార్త:** రాష్టంలోని ప్రతి పేద కుటుంబానికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించి వారి గుండేలలో రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్థానం సంపాదించారని తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమర్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాపూరు బిట్ 2 సచివాలయం పరిధిలోని రామిరెడ్డిపల్లి, నవాబుపేట ఎస్‌సీ కాలనీ, నవాబుపేట ఎస్‌టీ కాలనీ, నవాబు పేట గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆయన ప్రతి ఇంటికి వెల్లి ఆ కుటుంభంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత అందించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గూర్చి వివరించారు. రాష్టాంలోని పేదలకు ఇన్ని విధాల అబివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరు ఆధరించి వచ్చే ఎన్నికలలో తిరిగి అఖండ మేజారిటీతో 175 అసెంబ్లీ స్థానాలకు 175 అసెంబ్లీ స్థానాలు వచ్చేలా గెలిపించి తిరిగి జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేదురుమల్లి వెంట మండల జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, సినియర్ వైసిపి నాయకులు పాపకన్ను దయాకర్ రెడ్డి, బత్తిన పట్టాభి రామి రెడ్డి, నెల్లూరు రవీంద్రా రెడ్డి, బిట్1 సచివాలయం కన్వినర్‌లు మాదమాల పిచ్చి రెడ్డి, దమ్మాయి రమణయ్య, ఆరీఫా బేగం, బిట్ 2 సచివాలయం కన్వినర్‌లు పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు, యంపీడీఓ వీరాజు, తహశిల్దార్ వై.సుభాషిణి, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులున్నారు.

## విద్యార్థులు వేసవి శిక్షణ ద్వారా విజ్ఞానం పెంపోందించుకోవాలి




**రాపూరు, మే23ప్రబాతవార్త:** విద్యార్థులు వేసవి శిక్షణా శిభిరాల ద్వారా విజ్ఞానాన్నిన పెంపోందించుకోవాలని రాపూరు గ్రంధాలయ అధికారిణి ధనమ్మ కోరారు. వేసవి శిక్షణా తరగతులలో బాగంగా గ్రంధాలయానికి వచ్చిన విద్యార్థులకు పలు నీతి కథలను ఆమె బోదించారు. ప్రతి ఒక్కరు నీతి కథలలోని నీతిని గ్రహించి తద్వారా నీతిమంతంగా వుండాలన్నారు. ప్రతి ఒక్కరు నిజాయితీగా వుండటం ద్వారా సమాజం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించిన గెలుపోందిన విద్యార్థులు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం సహాయకుడు వెంకటేశ్వర్లు, విద్యార్థులు వున్నారు.

## నేడు రాపూరు యంపీడీఓ కార్యలయంలో వాలంటీర్లకు వందనం

**రాపూరు, మే23ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరులోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో బుదవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు యంపీడీఓ వీరాజు తెలిపారు. మండల ప్రజా పరిషత్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో బోజ్జనపల్లి పంచాయితీకి చెందిన గంపాల ఆపర్ణ కుమార్‌కు సేవ వజ్రా అవార్డు, సేవా రత్నా అవార్డులకు బోజ్జనపల్లి పంచాయితీలో తాటిబోయిన నరసింహా రావు, గోనుపల్లి సచివాలయం పరిధిలో వడ్లపల్లి సుప్రజ, సంకురాత్రి పల్లి సచివాలయం పరిధిలో నిప్పట్ల వెంకటరమణమ్మ, రాపూరు బిట్ 2 సచివాలయం పరిధిలో చింతకాయల సుప్రియ, రాపూరు బిట్ 3 పరిధిలో దువ్వూరు సురేంద్రలు ఎంపికైనట్లు యంపీడీఓ తెలిపారు. వీరితో పాటు సేవా మిత్ర కింద 243 మంది వాలంటీర్లు ఎంపికైనారని తెలిపారు. వీరిలో సేవా వజ్ర కింద రూ. 30 వేల నగదు, సేవా రత్న కింద రూ.20 వేలు సేవా మిత్రకి రూ.10 వేల నగదు పంపిణీ చేయడంతో పాటు, అందరికి ప్రశంశా పత్రం, మోడల్, తో పాటు శాలువా కప్పి సత్కారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమర్ రెడ్డి, స్థానిక సంస్థల యంఎల్‌సీ మేరిగ మురళీదర్‌తోలు హాజరైతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వాలంటీర్లు, గ్రామ సర్పంచ్‌లు, యంపీటీసీలు హాజరు కావాలని ఆయన కోరారు.

## ఆధార్ ప్రత్యేక సేవలను సద్వినియోగపరచుకోవాలి

**వింజమూరు, మే23ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో మంగళవారం నుండి గ్రామ సచివాలయాల్లో చేపట్టిన ఆధార్ ప్రత్యేక సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ ప్రసన్నకుమారి కోరారు. మంగళవారం పలు సచివాలయాల్లో జరుగుతున్న ఆధార్ అప్‌డేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. వింజమూరు మండల కేంద్రమైన సచివాలయం-2, ఊటుకూరు సచివాలయం పరిశీలించారు. బుధవారం సచివాలయం 2,5 లు, 25న సచివాలయం 4, చాకలికొండ సచివాలయం, 30న వింజమూరు సచివాలయం 3, శంఖవరం సచివాలయం, 31న వింజమూరు-1, బుక్కాపురం సచివాలయం ఆధార్‌కు సంబంధించిన అన్ని రకాల సేవలను పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ అబ్దుల్‌బాషా, డిజిటల్ అసిస్టెంట్లు నాగేశ్వరరావ్, సునీల్ , పంచాయతీ కార్యదర్శులు ఆదిరెడ్డి, నాగిరెడ్డి లు పాల్గొన్నారు.

## చదువుతోపాటు సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకే ఆటలు



**ఉలవపాడు, మే23, ప్రభాతవార్త:** ఉలవపాడు గ్రంధాలయంలో చదువుతోపాటు పిల్లల్లో దాగిఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ఆటలు కూడా దోహదపడతాయని అవసరాన్ని గుర్తించి ఈ రోజు సమాజిక అరోగ్యం కేంద్రం పిల్లల వైద్య నిపుణులు ఎమ్.సతీష్ 2క్యారమ్‌బోర్డులు, 2చెస్‌బోర్డులు , స్నేక్అ ండ్ లాడర్, లూడో బోర్డు మొదలగున ఆట వస్తువులు బహుకరించారు. అలాగే గ్రంధాలయానికి వచ్చే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నంబర్‌షిప్ కలిగి ఉండాలని తానే స్వయంగా 100రూపాయలు కట్టి గ్రంధాల యంలో సభ్యులుగా చేరి పిల్లలకు ఆదర్శంగా నిలిచారు. వైద్యసేవలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో డాక్టర్ సతీష్ పిల్లలకు మరియు గ్రంధపాలకుడు కోటేశ్వరరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పెంచిన విద్యుత్ చీర్జీలు తగ్గించాలని కోరుతూ నిరసనసభ




**కందుకూరు, మే23, ప్రభాతవార్త:** కందుకూరు తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు కందుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ పట్టణంలోని కోవూరురోడ్డులో గల సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం పట్టణ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకుఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై భారం మోపారని విమర్శించారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లోటు విద్యుత్ ఉన్నప్పటికీ ప్రజలపై ఎటువంటి భారం వేయకుండా పరిపాలించారని తెలిపారు. వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, చిలకపాటి మధు, బెజవాడప్రసాద్, కూనం నరేంద్ర, గోచిపాతలమోషే, నాదెళ్ల వెంకట సుబ్బారావు, పొడపాటి మహేష్ , ఆర్.శ్రీనివాసరావు , వి.రవిచంద్ర, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, పులి నాగరాజు, పసుపులేటి శ్రీను, కల్లూరు శైలజ, పువ్వాడి కోటయ్య, వేణు, దాసరి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై దృష్టి సారించండి



**కొండాపురం, మే 23 ప్రభాతవార్త:** ప్రజల సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని కొండాపురం ఎంపిపి బొడ్డు అనురాధ, ఎంపిడివో కె.బ్రహ్మయ్యలు తెలిపారు. మంగళవారం కొండాపురం ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు అడిగిన సమస్యలు గురించి మన దగ్గర ఏ విధంగా పరిష్కారం జరుగుతుందో సమాధానం చెప్పాలని అధికారులకు ఎంపిడివో సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చెప్పిన సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ హుస్సేన్, ఎంఇవో కె.రవికుమార్, పంచాయతీరాజ్ ఎఇ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జిలానిబాషా, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## కే.జీ.ఎస్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రం

## ఎస్సై శివకృష్ణరెడ్డి చేతులమీదుగా మజ్జిగ పంపిణీ



**ముత్తుకూరు, మే23, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండల కేంద్రంలో మంగళవారం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో కృష్ణపట్నం గ్రామసమస్యలు సాధన సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. కె.భవానిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ చలివేంద్రం ఏరాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ముత్తుకూరు ఎస్సై శివకృష్ణారెడ్డి విచ్చేసి పేదలకు మజ్జిగ పంపిణీచేశారు. గత 20రోజులుగా ఎండతీవ్రత దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేశామని అధ్యక్షులు భవానిశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముత్తుకూరు ఎస్సై శివకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కూడా కేజీఎస్ఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం కూడా ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని తెలిపారు. ఇలాంటి మంచిసేవా కార్యక్రమాలలో యువతని ఎప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజిఎస్ఎస్ సభ్యులు హరిబాబు, నాగార్జున, రాజావివేక్, సునీల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్ పరిశీలన



**కలువాయి మే 23 ప్రభాతవార్త:** మండలంలో జగన న్న విద్యాకానుక-4 ను జిల్లా ఉపవిద్యాధికారి కందుకూరు శ్రీహరి ప్రసాద్ , అకాడమిక్ మానటిరింగ్ ఆఫీసర్ సమగ్ర శిక్ష జి సుదీర్‌బాబులు మంగళవారం పరిశీలించారు. విద్యాకానుక పాయింట్‌లో వచ్చిన వస్తువులను వాటి నాణ్యతను పరిశీలించి మిగిత సామగ్రిని త్వరలో అందజేస్తామని పాఠశాలల వారిగా కిట్లను తయారు చేసి విద్యార్దులకు అందజేయాలని వారు తెలిపారు. వీటి పూర్తి బాద్యత మండల విద్యాశాఖాధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులదని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ ఎం బాలకృష్ణయ్య, హెచ్‌ఎం ఎస్ జనార్దన్‌రెడ్డి, ఎంఆర్‌పిఎస్ సిబ్బంది యానాదయ్య, బాలకృష్ణా, సిఆర్‌పిలు కె మహేశ్వర్‌లు పాల్గొన్నారు.

## రీసర్వే హద్దు రాళ్ల పరిశీలన



**బిట్రగుంట, మే 23 ప్రభాతవార్త** బోగోలు మండలం తాళ్ళూరు గ్రామంలో మంగళవారం జగనన్న భూసంరక్షణ, భూహక్కు పథకంలో భాగంగా రీసర్వే చేసిన పొలాలకు సంబంధించి సర్వే హద్దు రాళ్ల జియో ట్యాగింగ్‌ను తహశీల్దార్ పసుపులేటి హే మంత్‌కుమార్ పరిశీలించారు. మండలంలో తొలి విడత రీసర్వేలో ఐదు గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే పూర్తి చేసి రైతు లకు వారి హద్దులకు సంబంధించి సర్వే రాళ్లను ఏర్పాటు చేస్తుండటం తెలిసిందే. ఈ ప్రక్రియ సజావుగా సాగుతుందా లేదా,జియో ట్యాగింగ్ ప్రకారం సక్రమంగా వుందా లేదా అని ఆయన పరిశీలించారు.

## పోలంగారిపల్లిలో ఉచితవైద్య పరీక్షలు



**సీతారామపురం మే 23 ప్రభాతవార్త** కాకర్ల చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ రూపొందించిన సంజీవిని ఆరోగ్య రదం మండలంలోని పోలంగారిపల్లి సచివాయం వద్ద గ్రామస్తులకు ఉచితంగా మందులు పంపీణి తో కూడిన వైద్యసేవలు అందించారు. కాకర్ల సురేష్ పర్యటనలో భాగంగా మండలంలోని మారంరెడ్డిపల్లి గ్రామంలో వీరిరేష్మా వివాహంకు హాజరై పెళ్లి కానుకగా పది వేల రూపాయాలు ఆర్ధిక సహాయం అందించారు. అనంతరం అంగవైకల్యంతో బాదపడుతున్న కలివెల నా గయ్యను పరామర్శించి పది వేల రూపాయాలు ఆర్ధిక సహాయం అందించారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్‌పి టిసి కలెవెల జ్యోతి ,కల్లూరు వెంకటేశ్వర్లు, తురకా వెంకటేష్ ,పోలంగారిపల్లి సర్పంచ్ ముత్తురు వెంక ట సుబ్బయ్య,పిన్నెబోయిన రమణయ్య, ఎస్‌కె బాబు,దాసరి తిరిపాలు,వెంకటసుబ్బయ్య,ఆదినారాయణ,త దితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతన బకాయిలు చెల్లింపు



**బుచ్చి మే 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో పారిశుద్ధ్య కారి ్మకులుగా పనిచేస్తున్న కార్మికులకు 13 నెలలుగా రావల్సి న వేతనం మొండి బకాయిలును కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ,చైర్‌పర్స న్‌మోర్ల సుప్రజ చొరవతో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి కృషి తో చెల్లించారు.ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం కార్మికులు ఎమ్మెల్యేకి,చైర్‌పర్స న్‌కి ,కమీషనర్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## చెంచులక్ష్మీపురంలో పోలేరమ్మకు సద్ది కార్యక్రమం



**బిట్రగుంట, మే 23 ప్రభాతవార్త** బోగోలు మండలం బోగోలు మేజర్ పంచాయతీలోని చెంచులక్ష్మీపురం గ్రామంలో మంగళవారం మహిళలు అత్యంత భక్తితో పోలేరమ్మకు సద్ది నివేదన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక వాయిద్యాలతో సద్దిని మోసుకొచ్చి అమ్మవారికి నివేదించారు.

## కామాక్షితాయి హుండి లెక్కింపు



**బుచ్చి మే 23 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి ,కామాక్షితాయి హుండిని దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లుపాలక మండలి సభ్యులు,దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు సమక్షంలో హుండిని లెక్కిం చారు.శ్రీవార్లకు సమర్పించిన కానుకలు లెక్కించగా 28-3-23 నుండి 23-5-23 వరకు అనగా 57 రోజులకు గాను శ్రీవార్ల హుండిలు ద్వారా ఆదాయం 3246742 రూపాయాలు కాగా బంగారు వస్తువులు 141 గ్రాములు 200 మిల్లీ గ్రాములు ,వెండి వస్తువులు 141 గ్రాముల 5 వందల మిల్లీ గ్రాములు భక్తులు శ్రీవార్ల హుండి ద్వారా సమర్పించారు. అన్నదానం హుండి ద్వారా 117472 మలేజియా రింగేట్స్1, కతర్ సెంట్రల్ బ్యాంకు కరెన్సీ 1భక్తులు హుండి ద్వారా సమర్పించినట్లు అధికారులు తెలిపారు.ఈకార్యక్రమంలో నెల్లూరు జిల్లా దేవాదాయశాఖ అధికారి పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యు లు, స్థానిక బ్యాంకు మేనేజర్ మరియు బ్యాంకు అప్రైజర్ కె ఎన్ బి సింగ్, ఆలయ సిబ్బంది,పోలీసులు,స్థానిక బ్యాంకు అధికారులు విద్యాసాగర్ కృష్ణ, స్టేట్‌బ్యాంకు ఆఫ్‌ఇండియా రిటైర్డ్ ఉద్యోగులు భక్తులు పాల్గొన్నారు.

## పెళ్ళికానుకను అందజేసిన ' కాకర్ల '



**వింజమూరు,మే23ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీలోని గంగమిట్ట ప్రాంతంలో సయ్యద్‌రసూల్-మహబూబ్‌జాన్‌ల కుమార్తె పెళ్ళి వేడుకలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ పెళ్ళి కానుకగా ట్రస్ట్ తరపున 10వేల రూపాయలను అందజేశారు. ఈకార్యక్రమంలో మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌కార్డు ఉన్న వారందరికి పనికల్పించాలి



**సీతారామపురం మే 23 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధీహామి పథకం కింద కూలీలకు ఈ ఆర్ధిక సంవత్సరానికి 2 లక్షలా 64వేల 5 వందల పనిదినాలు కల్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు 64 వేల 112 పనిదినాలు చేసినట్లు ఎపిడి గాయత్రి దేవి తెలిపారు.మంగళవారం ఉపాధీహామి కార్యలయం నుండి ఆమె సిబ్బందితో సమావేశం అయి ప్రతి రోజు మండలానికి 3 వేల 5 వందలు పనిదినాలు టార్గెట్ చేయాలని ఆమె తెలిపారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పనిదినాలు పనిచేసే కూలీలకు 250 నుండి 272 వరకు కూలీ వస్తుందని ఆమె వివరించారు. ఉదయం పనికల్పించడం సాయింత్రం పీల్డ్ అసిస్టెంట్లు వారికి అవగాహన కల్పించడం చేయాలని ఆమె సూచిం చారు.హార్టికల్చర్ పథకం కింద 9.5 ఎకరాలు ఇప్పటి వరకు 4.5 ఎకాలు అంచనాలు వేయడం జరిగింది.ఈకార్యక్రమంలోఎపిఒ సుబాషిణి,ఇసి సువార్తయ్య, డిఎప్‌టి హరిబాబు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ మంచి కార్యక్రమం




**కోవూరు, మే 23ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో మంగళవారం ఆమె ఈ కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అదేవిధంగా రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వారిని అవసరమైన మందులతో పాటు పౌష్టికాహారం తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఎంపిక చేసిన వైద్యులు మంచానికే పరిమితమైన వారి ఇంటి వద్దకే వెళ్లి వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా బీపీ, షుగర్, క్యాన్సర్, తదితర వ్యాధిగ్రస్తులను పరీక్షించి వారికి అవసరమైన మందులు, సలహాలు , సూచనలు ఇవ్వాలన్నారు. దీంతో పాటు పాఠశాలలు తెరిచిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను కూడా పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మంచి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, సీహెచ్‌వో నర్సమ్మ, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో యం.జె.మాణిక్యం జయంతి



**కావలి రూరల్, మే 23 ప్రభాతవార్త** జవహర్ భారతి కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు, మాజీ ఎమ్మెల్సీ, ఎయిడెడ్ వ్యవస్థకు జీవం పోసి దానికి జవసత్వాలను కలిగించిన స్వర్గీయ యం.జె.మాణిక్యరావు 87వ జయంతి వేడుకలు కావలి జెబి డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. ఎయిడెడ్ ఉద్యోగి ఆత్మగౌరవం, ఆత్మస్థైర్యం కలిగి వున్నాడంటే దానికి కారణం యం.జె.మాణిక్యరావు సుదీర్ఘ పోరాట ఫలితమేనన్నారు. అధ్యాపక సంఘం అధ్యక్షులు పి.భాస్కర్‌రావు మాట్లాడుతూ ఎయిడెడ్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ప్రభుత్వ అధ్యాపకులతో సమానంగా జీతభత్యాలు తీసుకుంటున్నారంటే, ఉద్యోగ విరమణ తర్వాత పెన్షన్ పొందుతున్నారంటే అది మహానుభావులు మాణిక్యరావు కృషి ఫలితమేనన్నారు. అనంతరం యం.జె.మాణిక్యరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ డి.వెంకట్రావు, కోశాధికారి డాక్టర్ టి.విశాలక్ష్మి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి, డాక్టర్ టి.సుబ్రమణ్యంనాయుడు, డాక్టర్ జె.కృష్ణప్రసాద్‌బాబు, నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె.చాంద్‌బాషా, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



కావలి రూరల్, మే 23 ప్రభాతవార్త పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా తెలిపారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కావలి పట్టణంలోని అష్టలక్ష్మినగర్‌లోని కారుణ్య కోచింగ్ సెంటర్ వద్ద హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఘనీబాషా మాట్లాడుతూ ప్రస్తుతం ఉష్ణోగ్రత 48 డిగ్రీలు వుందని పుడమ తల్లిని రక్షించుకోవాలని, మన భూమి, మన ప్రకృతి, మన భవితను కాపాడుకోవాలంటే మొక్కలను విరివిగా నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కారుణ్య కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కె.శివనారాయణ, ఆయన సతీమణి కె.లత, సంస్థ సభ్యులు మారుబోయిన నాగరాజు, షేక్ కరీముల్లా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్రమచెర నుంచి దేవాలయ స్థలాన్ని కాపాడండి



వింజమూరు,మే23ప్రభాతవార్త: ఆక్రమణల చెర నుండి దేవాలయ స్థలాన్ని కాపాడాలని మంగళవారం స్థానిక బిసికాలనీవాసులు తహసిల్దార్ కార్యాలయం వద్దకు ప్రదర్శన తరలి ఎళ్ళి తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ బిసికాలనీ గ్రామానికి ఎగువభాగాన మూడు రోడ్ల కూడలిలో త్రిభుజా కారంగా ఉన్న స్థలాన్ని గ్రామస్తులు శ్రీరాముని ఆలయానికి కేటాయించి తమ ఆర్ధికస్థితికి అనుగుణంగా అంచలంచలుగా అభివృద్ధి చేస్తున్నా మన్నారు. కానీ ఇటీవల కాలంలో అదే కాలనీకి చెందిన ఒక వ్యక్తి ప్రహరికి వెలుపల ఉన్న ఆలయ స్థలంలో నివాసం పేరుతో ఆక్రమణలకు దిగాడన్నారు. సదరు వ్యక్తి ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంతోపాటు వారసత్వంగా సంక్రమించిన ఇల్లుకూడా ఉందన్నారు. తమ ప్రాంత దేవాలయ స్థలాన్ని కాపాడుకోవాలనే సదుద్దేశంతో తహసిల్దార్ కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. అధికారులు ఇప్పటికే స్థలాలు పొంది ఉన్న ఆక్రమితదారుడు నుండి స్థలాన్ని విడిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళలు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గ్రీన్ సిటీ హౌసింగ్ కాలనీని సందర్శించిన సిపియం నేతలు



**కావలి, మే 23 ప్రభాతవార్త** కావలి పట్టణం ఇందిరమ్మ గ్రీన్ సిటీ హౌసింగ్ కాలనీని మంగళవారం సిపియం పార్టీ నేతలు సందర్శించారు. అక్కడ ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. ఈ ప్రాంతంలో ప్రజలు 13 సంవత్సరాలుగా నివసిస్తూ మంచినీటి సమస్యలో చిక్కుకొని తల్లడిల్లుతున్నారన్నారు. ఈ కాలనీలో 9 లైన్లు వున్నాయని ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నట్లు ప్రజలు చెప్పారన్నారు. ఈ ట్యాంకర్ ఒక్కో వీధికి వచ్చే సరికి ఐదు రోజుల నుండి ఆరు రోజులు పడుతుందని నీళ్ళకు చాలా ఇబ్బందులు వున్నాయని ప్రజలు వాపోయారన్నారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీరు తాగేందుకు పనికి రావడం లేదని తెలిపారు. ఈ నీటితో స్నానం చేస్తే ఒంటి మీద గుల్లలు వస్తున్నాయని, సంవత్సరాల తరబడి ఈ బాధలు అనుభవిస్తున్నామని కాలనీవాసులు వాపోయారన్నారు. పాలకులు, ప్రజాప్రతినిధులకు ఈ ప్రాంతం వాసులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోవడంతో కొన్ని కాపురాలు ఇక్కడ నుంచి పట్టణంలోకి తరలి వెళ్లాయన్నారు. ఈ కాలనీకి గతంలో పైపులైన్ ద్వారా తాగునీరు సరఫరా అవుతుండేదని తెలిపారు. మూడేళ్ల నుంచి ఈ పైపుల ద్వారా మున్సిపల్ నీరు రావడం లేదన్నారు. కరెంటు సమస్య కూడా తీవ్రంగా వుందన్నారు. ప్రజాప్రతినిధులు ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని దుయ్యబట్టారు. పోరాటాలు చేసి సమస్యలు పరిష్కరించేందుకు ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, సిపియం నాయకులు జి.మధుసూదన్‌రావు, తలపల రత్నం, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై విద్యుత్ పేరుతో రూ.57 వేల కోట్లు భారం




**కోవూరు, మే 23ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ పేరుతో 57 వేల కోట్లు ప్రజల మీద భారం వేయడమే కాకుండా ఇప్పటివరకు 7 సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజలను మోసం చేశారని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి దుయ్యబట్టారు. కోవూరులోని 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ల రూపంలో 12 వేల కోట్లు ఈ ప్రభుత్వం కమీషన్ రూపంలో పిండుకుందన్నారు. ఒకవైపున స్మార్ట్ మీటర్లు రూ. 15 వేలకు వస్తుంటే అవినాష్‌రెడ్డి కంపెనీలో 30 వేల రూపాయలకు కొంటూ కమీషన్ల పేరుతో కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్, ట్రూఅప్, పవర్ పర్చేజస్ వివిధ రకాల పేర్లతో కోట్లాది రూపాయలు ప్రజల మీద ఈ ప్రభుత్వం భారం వేసిందన్నారు. ఈ వేసవిలో తమ ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు, వ్యాపరవేత్తలు, పరిశ్రమ యాజమానులు అల్లాడిపోతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు మిగులు విద్యుత్ అందించి బయట రాష్ట్రాలకు కూడా విద్యుత్ అమ్మే పరిస్థితి ఏరానపటు చేశారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి అనాలోచిత, అవినీతిపరమైన నిర్ణయాలతో ప్రజలపై 57 వేల కోట్ల రూపాయల భారం మోపి కోట్ల రూపాయలు కమీషన్ రూపంలో దండుకుని విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారన్నారు. ప్రభుత్వం పెరిగిన కరెంటు చార్జీలు తగ్గించడమే కాకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించిన కోతలు లేకుండా 24 గంటలు విద్యుత్ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి సబ్ స్టేషన్ వరకు ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ ర్యాలీలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సాగింది. అనంతరం ట్రాన్స్‌కో ఏఈకు వినతిపత్రం అందజేశారు. టీడీపీ నాయకులు మ ల్లారెడ్డి, కృష్ణచైతన్య,బాలరవి, నాటకరాణి వెంకట్, ఫిరోజ్, విజయ్‌కుమార్, విజయ్‌బాబు, మల్లికార్జున్‌రెడ్డి, చిరంజీవి, హేమంత్, వెంకటేశ్వర్లు,శ్రీధర్‌నాయుడు, కె.మల్లికార్జున, ప్రసాద్, సునీల్, తదితరులు ఉన్నారు.

## రానున్న ఎన్నికలకు కొత్త నాటకానికి తెర తీసిన ప్రధానమంత్రి



**కోవూరు, మే 23ప్రభాతవార్త :** 2000 రూపాయల నోటు రద్దు రాబోయే ఎన్నికలకు కొత్త నాటకానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెర లేపారని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శించారు. కోవూరు మండలం పడుగుపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో మంగళవారం సీపీఎం కార్యకర్తల శిక్షణ తరగతులలో భాగంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలపై భారాలను పెడుతూ బడా పెట్టుబడి దారులకు ఈ ప్రభుత్వం మేలు చేసే విధంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో పేదలు మరింత నిరుపేదలుగానూ, ధనవంతులు బిలీనియర్లు గానూ తయారవుతున్నారన్నారు. ఇప్పటికే జీఎస్‌టీ పేరుతో ప్రజలపై మోయలేని భారాలను మోపుతూ పెట్రోల్, గ్యాస్, విద్యుత్ చార్జీలను తమ ఇష్టానుసారంగా పెంచి వేస్తున్నారన్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించి వ్యవసాయ మోటార్లకుమీటర్లు, నూతన విద్యావిధానం వంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టి ప్రధానమంత్రిని గద్దె దింపే వరకు పోరాటం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇంకా సీపీఎం సీనియర్ నేతలు టి. గోపాల్, జె. వెంకమరాజు, జి. దయాకర్, జి. శేషయ్య, ఎం. గురునాథం, జి. శ్రీనివాసులు, జెక్కా శేషమ్మ, టీవీ ప్రసాద్, కోటేశ్వరరావు, దయాకర్‌లు పలు సూచనలు చేశారు.

## శ్రీధర్‌రెడ్డి అరెస్టు ప్రజాస్వామ్య వ్యతిరేకం



**నెల్లూరు మే 23, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డిని గృహంలో నిర్భంధించడం, ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యకలాపాలకు ఈ ప్రభుత్వం పాల్పడడమేనని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి.గిరిధర్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గిరిధర్‌రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ నియోజకవర్గంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ నిధుల మంజూరు కోసం పోరుబాట కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం చేపట్టాల్సి ఉండగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని అరెస్టు చేయడాన్ని గిరిధర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. శ్రీధర్‌రెడ్డిని అరెస్టు చేసినా పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఈ కార్యక్రమానికి మద్ధతుగా ప్రతి చర్చి నుండి ఒక ఇటుకరాయిని తీసుకొచ్చిన క్రిస్టియన్ పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులకు, నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో సైతం ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియపరచేందుకు నిరసన కార్యక్రమాలను చేసుకోవచ్చని ఉందని, అయితే ఆ రాజ్యాంగాన్నే ఈ ప్రభుత్వం ధిక్కరిస్తోందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఒక ఎమ్మెల్యేగా నిరసనను చేపట్టడం తప్పాని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో నిర్మాణ నిధులను విడుదల చేయమని పోరాటం చేయడం తప్పాన్నారు. అధికార పార్టీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదాల.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా మంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డిలు క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వ్యతిరేకమా, అనుకూలమాని వారు వెంటనే స్పష్టం చేయాలని గిరిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మీరు ఏ నిర్ణయమైనా తక్షణమే తెలుపుకపోతే క్రిస్టియన్ వ్యతిరేకులుగా భావించవలసి వస్తుందన్నారు. రూరల్‌లో ప్రజా ఉద్యమాలు చేస్తేనో, అక్రమ అరెస్టులు చేస్తేనో, కేసులు పెడితేనో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి భయపడరని ఆయన అన్నారు. అన్నింటికీ తెగించే వైసీపీ పార్టీ నుండి బయటకి వచ్చామన్నారు. ఈ సమావేశంలో నాయకులు పొట్లూరు.స్రవంతి, తాటి.వెంకటేశ్వర్లు, క్రిస్టియన్ పాస్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో మంత్రి రోజాతో వాటర్‌స్కీంకి శంకుస్థాపన





**బుచ్చి మే 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘానికి సమ గ్రమంచినీటి పథకాన్ని 85 కోట్ల రూపాయాలతో మంజూరు చేయించినట్లు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు.బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,7 వవార్డ కౌన్సిలర్ షేక్ షకిలాబేగం,6 వవార్డు కౌన్సిలర్ షేక్ రహమత్‌భాషాతో కలిసి ఆయన గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతు మాజీ సర ్పంచ్ టంగుటూరు మల్లికార్జునరెడ్డి సూచనల మేరకు బుచ్చిరెడ్డిపాళెంలో త్రాగునీటి ఆవశ్యకతను గుర్తించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళగా అమృత్ పదకం కింద 85 కోట్లతో నిధులు మంజూరు చేయించడం జరిగిందని అందులో 50 శాతం కేంద్ర ప్రభుత్వం,50 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటా అని ఆయన తెలిపారు. సంగం పెన్నానదిలో నుండి 13 కిలోమీటర్లు బుచ్చిరెడ్డిపాళెంకి పైప్‌లైన్ వేయడం జరుగుతుందని చెప్పారు.10 ,15 రోజులలో ఈ పథకంకి మంత్రి రోజా చేతుల మీదుగా శంకుస్ధాన చేయించనున్నట్లు ఆయన తెలిపారు.అలాగే అమృత-2 కింద 80కోట్లుకి సైడ్ డ్రైన్స్,30 కోట్లతో సిమెంట్‌రోడ్లుకు ప్రతిపాదనాలు పంపడం జరిగింది.త్వరలో అవి కూడా మంజూరు అవుతాయని చెప్పారు.బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫాల్టీ రూపురేఖలు మారుస్తామని ఆయన తెలిపారు.దీనంతటికి కారణం ప్రిన్సిఫల్ సెక్రటరీ శ్రీలక్ష్మి అని ఆయన తెలిపారు.ఆమె నెల్లూరు నుండి అని ్న ప్రతిపాదనలు తెప్పించుకొని శాంక్షన్ చేసేందుకు కృషి చేశారని ఆమెకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోడికి ఆయన ప్రతే ్యకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో భాగంగా పొదుపు గ్రూపులకు 6 లక్షలా 34 వేల రూపాయాలు నగదు అందజేశారు. అనంతరం ఇఒఎ లందరికి ప్రత్యేకంగా ఎమ్మెల్యే సొంత నిదులతో యూనిపాం ( చీరలు) పంపీణి చేశారు.ఈకార్యక్రమంలో నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు ,తహసిల్దారు సుధీర్‌కుమార్, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్, ఎపిఎం లలితారెడ్డి ,కౌన్సిలర్లు పఠాన్ నస్రీన్,కో ఆప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్,కౌన్సిలర్లు బెల్లం మల్లారెడ్డి,యానాదిరెడ్డి,రాచూరు సత్యనారాయణ, చీర్ల ప్రసాద్,మోర్ల మురళీ ,శ్రీదేవి, కంఠా అనంత మ్మ,మైనార్టీ నాయకులు షేక్ అలా ్లబక్ష్, కో ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాబక్ష్, పఠాన్ మహబూభాషా, కౌన్సిలర్ శివకుమార్‌రరెడ్డి, రమేష్‌రెడ్డి,పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి,ఇరిగేషన్ డిఒ మదు ,ఏఇ వినయ్‌కుమార్,ట్రాన్స్‌కో ఏఇ సురేష్, మైనార్టీ నాయకులు డాక్టర్ అల్లాబక్ష్, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్,పలువురు వైసిపి నాయకులు,సచివాలయం సిబ్బంది,వాలింటర్లు పాల్గోన్నారు.

## కౌన్సిలింగ్ కేంద్రంగా కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

**కావలి రూరల్, మే 23 ప్రభాతవార్త** కౌన్సిలింగ్ కేంద్రంగా కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఈ విద్యా సంవత్సరం నుండి ఏర్పాటు చేశారు. కావలి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ అభ్యర్ధన మేరకు టెక్నికల్ ఎడ్యుకేషన్ కమీషనర్ చదలవాడ నాగమణి కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను కౌన్సిలింగ్ కేంద్రంగా ప్రకటించారు. ఈ సదవకాశాన్ని విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల ఆయన కోరారు. ఇది కావలి పట్టణం, పరిసర ప్రాంత విద్యార్థులకు శుభవార్త అని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వానికి, అధికారులకు కళాశాల ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన దామిశెట్టి సుధీర్‌నాయుడు



**కావలి, మే 23 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని నూతనంగా ఎంపికైన రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్‌నాయుడు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి పూలబొకె అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసానికి సుధీర్‌నాయుడు వెళ్లారు. రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్‌గా రెండోసారి ఎంపిక చేయడం పట్ల సుధీర్‌నాయుడు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కావలి రెడ్‌క్రాస్‌కు వున్న మంచిపేరును నిలబెట్టాలని దామిశెట్టిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, వైసిపి నేతలు వేమిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**సుధీర్‌ని అభినందించిన ఆర్డీవో శీనానాయక్...** రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్‌గా దామిశెట్టి సుధీర్‌నాయుడు మరోసారి ఎంపిక కావడం పట్ల ఆర్డీవో శీనానాయక్ అభినందించారు. విద్య, వైద్య రంగాలలో ప్రభుత్వ శాఖల అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. సుధీర్ వెంట రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

## వవ్వేరు బ్యాంకు సహకారంతో ఆలయాలకు నిధులు వితరణ



బుచ్చి మే 23 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంకు కామన్ గుడ్ ఫండ్ నుండి 9 లక్షల రూపాయాలు బ్యాంకు చైర్‌పర్సన్ యర్రంరెడ్డి స్వర్ణమ్మ నేతృత్వంలో పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన ్నకుమార్‌రెడ్డి ద్వారా సాల్మాన్‌పురం శ్మశానానికి 4 లక్షలు, వవ్వేరులోని చెన్నకేశవస్వామి గుడికి 3 లక్షలు, చెల్లాయపాలెం ఆంజనేయస్వామి గుడికి 2 లక్షలు మొత్తం 9 లక్షలు చెక్కులను అందజేశారు.ఈ సందర ్భంగా ఆయా గ్రామాల నాయకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వం నిర్దేశించిన వేళలు తప్పక పాటించాలి

**కోవూరు, మే 23ప్రభాతవార్త** : జిల్లాలోని అనిన గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వం నిర్దేశించిన వేళలు తప్పక పాటించడమే కాకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి అన్నారు. కోవూరు మండలం పాటూరు, కోవూరు గ్రామ సచివాలయాలను మంగ ళవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ సచివాలయంలో స్పందనలో వచ్చే ప్రతి అర్జీని ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయడమే కాకుండా ఈ అర్జీలను తప్ప నిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఈ అర్జీలకు తగు పరిష్కారాన్ని ప్రధాన్యత క్రమం లో చూపేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రతి సచివాలయంలో ఉద్యోగులు బాధ్యతగా తమకు కేటాయించిన విధులను నిర్వహించి ప్రభుత్వం ఏ లక్ష్యంలో ఈ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందో ఆ లక్ష్యం నెరవేరేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హత కలిగిన వారందనికీ అందించేలా గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కోవూరులోని గ్రామ సచివాల యం-1 రికారునడ , రిజిస్టర్ల నిర్వహణ చక్కగా ఉండడమే కాకుండా స్పందనలో వచ్చే అర్జీకి ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేసి వాటికి తగు పరిష్కారం చూపేలా చొరవ తీసుకున్న కార్యదర్శి శివకుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కల్పన, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



# అల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం

**అల్లూరు, మే 23 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని అల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.సచివాలయం 2 పరిధి లోని దసరా దేవస్థానం నుండి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కు మార్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందజేసి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులకు సంక్షే మ పథకాలు అందకుండా వుంటే వాలంటీర్ల ద్వారా త్వరితగతిన పొందవచ్చునని తెలిపారు. గత ప్రభు త్వంలో లంచాలు ఇస్తే కాని ప్రజలకు సంక్షేమ పథకాలు అందేవి కావని, జగనన్న ప్రభుత్వంలో నవరత్నాల పథకాల ద్వారా ఎంతో మంది లబ్ధిపొందారని తెలిపారు.రాబోయే రోజుల్లో జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఫణికుమార్, ఎంఇవో నాగేశ్వరరావు ,వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, కోడూరు సాధక్‌రెడ్డి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, దైవాదీనం, మునిరాజా, కరీముల్లా షాఖాదర్, నిమ్మల భాస్కర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించండి

**నెల్లూరు కార్పొరేషన్,మే23,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ ప్రణాళికా బద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి,పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు సహ కరించాలని కమిషనర్ వికాస్‌మర్మత్ నగర ప్రజలను కోరారు.స్థానిక 35వ డివిజన్ శానిటేషన్ మస్టర్ పాయింట్లను కమిషనర్ మంగళ వారం ఉదయం 6:30గంటలకు తనిఖీ చేసి శానిటేషన్ సిబ్బంది హాజరును పరిశీలించారు.ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయిన సిబ్బందికి నోటీసులు జారీ చేయా లని అధికారులను కమిషనర్ ఆదేశించారు.పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా డి.కె.మ హిళా కళాశాల మార్గం,పోలీస్ పెరేడ్ మైధానం,ఆర్‌టిసి బస్టాండ్, మద్రాస్ బస్టాండ్,కలెక్టరేట్ తదితర ప్రాం తాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు.అనంతరం స్థానిక షాపుల నిర్వ హకులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ ప్రతి దుకాణం బయట తడి,పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్‌లను ఉంచాలని సూచించారు.షాపుల పరిస రాలు అపరిశుభ్రంగా ఉంటే షాపు నిర్వహకునికి జరిమానా విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. తడి, పొడి చెత్తను విడివిడిగా చెత్త సేకరణ వాహనాలకు అందించాలని,చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గృహవ్యర్థాలను అందించాలని తెలిపారు.బహిరం గ ప్రదేశాల్లో చెత్తనువేస్తే జరిమానాలు విధిస్తామని,చెత్తను రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా సేంద్రీయ ఎరువులుగా మార్చి తిరిగివిని యోగంలోకి తీసుకురాగలమని ప్రజలకు వివరిం చారు.పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల దోమలవ్యాప్తి పెరిగి అనారోగ్యాలు కలుగుతాయని కమిషనర్ పేర్కొన్నారు.స్థానిక మద్రాస్ బస్టాండ్ ఏసి సుబ్బారెడ్డి



కూరగాయల మార్కెట్ సమీపంలో రోడ్డు వెంబడి విక్రయదారులు ఉదయం 7:30 గంటలకు పరిసరాలను శుభ్రం చేసి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఖాళీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. నగర వ్యాప్తంగా అన్ని ప్రధాన మార్గా లకు ఉదయం 7గంటలలోపు శుభ్రం చేసేలా పర్య వేక్షిం చాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక హెల్త్ అధికారులు,శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు,సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే, చైర్‌పర్సన్

**బుచ్చి మే 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మినిబైపాస్‌రోడ్డు నుండి శేషాద్రినగర్‌కు వెళ్లే సిమెంట్‌రోడ్డును కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,చైర్‌పర్సన్‌మోర్ల సుప్రజతో కలిసి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తు ఈరోడ్డు నిర్మాణంకు రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 10 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు ప్ర త్యేకంగా దన్యవాదాలు తెలిపారు.అలాగే రెయిన్‌బో స్కూల్ పక్కన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈకా ర్యక్రమంలో నల్ల పరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు ,తహసిల్దారు సుధీర్‌కుమార్, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్, ఎపిఎం లలితారెడ్డి , కమీషనర్ చంద్ర శేఖర్‌రెడ్డి ,కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ ,పఠాన్ నస్రీన్,కో ఆప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్,కౌన్సిలర్లు బెల్లంమల్లారెడ్డి,యానా దిరెడ్డి,రా చూరు సత్యనారాయణ, చీర్ల ప్రసాద్,మోర్ల మురళీ ,శ్రీదేవి, కంఠా అనం తమ్మ,మైనార్టీ నాయకులు షేక్ అలా ్లబక్ష్, కో ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాబక్ష్, పఠాన్ మహబూభాషా, కౌన్సిలర్ శివకుమార్‌రరెడ్డి, మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లిక,దళితనాయకులు బట్టా విల్సన్ రమేష్‌రెడ్డి,పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి,ఇరి గేషన్ డిఒ మదు ,ఏఇ వినయ్‌కుమార్,ట్రాన్స్‌కో ఏఇ సురే ష్,మైనార్టీ నాయకులు డాక్టర్ అల్లాబక్ష్, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్,పలువురు వైసిపినాయకులు,సచివాలయం సిబ్బంది,వాలింటర్లు పాల్గోన్నారు.



## ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరు నిషేధించాలి

ముత్తుకూరు,మే23,ప్రభాతవార్త ప్లాస్టిక్ వాడకం మానాలని,వాటి వాడకం వల్ల ప్రమాదం ఎక్కువగా ఉంటుదని ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషేదించాలని సర్పంచ్ ఆలపాక శ్రీనయ్య అన్నా రు.మంగళవారం పంటపాలెం పంచాయతీలోని పోర్ట్ బైపాస్‌లో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం సంయుక్తంగా పర్యావరణ పరిరక్షణపై అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలంటూ ర్యాలీ నిర్వహిం చారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ పెద్దవాళ్ల కాలంలో గుడ్డసంచులు ఎక్కువగా వాడే వారని ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్లాస్టిక్ సంచుల వాడకం వల్ల భయంకరమైన క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.అనంతరం ఇమామి యూనిటైడ్ ఎంవి నారాయణమూర్తి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కంపెనీల వంతున పూర్తి బాధ్యత అందిస్తాయని ఆయన అన్నారు.ప్లాస్టిక్ వాడకం ఈ రోజుల్లో ఫ్యాషన్‌గా తయారైందని ఎప్పుడైతేప్లాస్టిక్ నిషేదిస్తామో అప్పుడు మానవాళి జీవితంలో ఇబ్బంలు అంటూ ఉండవన్నారు.సర్పంచ్ చెప్పినట్టు పంచాయతీకి తమవంతు సహాయసహకారాలు అందిస్తామనిఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ టి.బ్రహ్మ నందం,ఎంపీటీసీ సభ్యులు విజయకుమార్‌రెడ్డి,కార్గిల్ విశాల్,జెమిని వరప్రసాద్,3వి పీఎస్ రావు,సౌత్ ఇండియా కృష్ణపట్నం అయిల్ చంద్ర మౌళి,సంతోషిమాత గణేష్ మిధున్, నవీన్‌రెడ్డి,ఆదానీ1 విశాల్ జైన్,యోగానంద్,ఆదాని2 మురుగా నంద్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ కేసులు పరిష్కరించి సైబర్ నేరాలు అరికట్టాలి

**కావలి, మే 23 ప్రభాతవార్త** కావలి పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలో పోలీస్ స్టేషన్లలో చోటుచేసుకుంటున్న కేసుల్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండా పనితీరు వుండాలని కావలి డిఎస్పీ వెంకట రమణ ఆదేశించారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో డివిజన్ స్థాయిలో పోలీస్ అధికారులతో మంగళవారం క్రైమ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు,సైబర్ నేరాలు,సివిల్ కేసులు, ప్రభుత్వ శాఖలపై వున్న కేసులపై ఆయన వివరాలు అడిగి చర్చించారు. అనంతరం మాట్లాడారు. ఆయా పోలీస్ స్టేషన్లు,సర్కిల్ కార్యాలయాల్లో ఫిర్యాదులు లేకుండా పనితీరు వుండాలన్నారు. ఫ్రెండ్లీ పోలీస్, దిశ యాప్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ పనితీరు వుండాలన్నారు. ప్రజలకు జవాబుదారితనంగా పోలీస్ అధికారులు వ్యవహరించాలన్నారు. కావలి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఉదయగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గిరిబాబు, కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కొండవీటి శ్రీనివాసులు, టు టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, ఎస్ఐలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

